క్లుప్తంగా

నూతన కార్యవర్గాల ఎన్నిక

చిట్యాల: సమగర మోచీ కుల సంఘం, ఫుట్‌వేర్ అసోసియేషన్‌ల నూతన కార్యవర్గాలను సోమవారం ఎన్నుకున్నారు. సమగర మోచీ కుల సంఘం అధ్యక్షుడిగా మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన మాస జగన్, ప్రధాన కార్యదర్శిగా చిట్యాల పట్టణానికి చెందిన దొంతుల నవీన్‌కుమార్, కోశాధికారిగా చంద్రగిరి శివమదన్, కార్యనిర్వాహక కార్యదర్శిగా తుంగతుర్తి వెంకటేష్ ఎన్నికయ్యారు. ఫుట్‌వేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా చంద్రగిరి రవికుమార్, ప్రధాన కార్యదర్శిగా మాస సత్యనారాయణ ఎన్నికయ్యారు. ఈ సమావేశాల్లో సమగర మోచి కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాస శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు మాస రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దొంతుల జంగయ్య, జిల్లా మాజీ అధ్యక్షుడు కానుకుర్తి వెంకటయ్య, మాస నరేష్, చంద్రగిరి దుర్గేష్, బెదర కోట శంకరయ్య, ఎల్లమ్మ పాల్గొన్నారు.

శ్రీ భవాని కుమ్మర సంఘం కార్యవర్గం..

చిట్యాల పట్టణంలోని శ్రీ భవాని కుమ్మర సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా తాడూరి చంద్రం, అధ్యక్షుడిగా అర్రూరి సత్తయ్య, ప్రధాన కార్యదర్శిగా రాధారపు గిరి, కోశాధికారిగా ఖమ్మంపాటి మల్లేష్, ఉపాధ్యక్షులుగా ఉట్కూరి బాలకృష్ణ, కంభంపాటి సతీష్, సహాయ కార్యదర్శులుగా ఖమ్మంపాటి వెంకన్న, సిలువేరు రాజు, సలహాదారులుగా అర్రూరి శ్రీనివాస్, బొడ్డుపల్లి చంద్రశేఖర్, మిడిదొడ్డి శ్రీరాములు, కంభంపాటి నర్సింహ, మిడిదొడ్డి కృష్ణమూర్తి, జంగయ్య, కార్యవర్గ సభ్యులుగా శంకరయ్య, ఊశయ్య, లింగయ్య, రమేష్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ముత్యాలుగౌడ్‌కు కేశవరావు జాదవ్ పురస్కారం



పురస్కారం అందుకుంటున్న ముత్యాలుగౌడ్

మర్రిగూడ : ప్రొఫెసర్ కేశవరావుజాదవ్ 92వ జయంతి సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లో అమరవీరుల ఆశయ సాధన రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల సీనియర్ జర్నలిస్టు కుక్కడపు ముత్యాలుగౌడ్‌కు కేశవరావుజాదవ్ పురస్కారం అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కోదండరాం, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, విమలక్క, సినీ డైరెక్టర్ ఎండీ.షఫీ, అమరవీరుల ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోరె సాయిరాం, కొలుకులపల్లి యాదయ్య, సుభాష్, మహేశ్వరం, సతీష్, పగడాల లింగయ్య, నరసింహ పాల్గొన్నారు.

కేంద్రీయ విద్యాలయంలో బ్యాగ్‌లెస్ డేస్

రామగిరి(నల్లగొండ): జిల్లా కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయంలో సోమవారం బ్యాగ్‌లెస్ డేస్ కార్యక్రమం ప్రారంభమయింది. ప్రిన్సిపాల్ జి. శ్రీనివాసులు కార్యక్రమాన్ని ప్రారంభించారు. పది రోజుల పాటు 6 నుంచి 8వ తరగతి విద్యార్థులకు క్రాఫ్ట్, ట్రెక్కింగ్, ట్రెడిషనల్ గేమ్స్, డ్యాన్స్ అండ్ మ్యూజిక్ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. కార్యక్రమంలో సిబ్బంది ఏ.రవికుమార్, టి.సుష్మ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.


వీడియో జర్నలిస్ట్‌కు ఆర్థికసాయం



రవికి ఆర్థికసాయం అందజేస్తున్న ప్రెస్‌క్లబ్ బాధ్యులు

నల్లగొండ టూటౌన్ : అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందిన వీడియో జర్నలిస్ట్ రవికి సోమవారం ప్రెస్‌క్లబ్ తరఫున రూ. 25 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు యరెడ్ల చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్ట్‌లకు ఏ సమస్య వచ్చినా ప్రెస్‌క్లబ్ అండగా నిలుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ కార్యదర్శులు వరకాంతం కిరణ్‌రెడ్డి, మహ్మద్ సయ్యద్, ఇతర కార్యవర్గ బాధ్యులు సోమ చంద్రశేఖర్, నగర భాస్కర్, వెంకన్న, రాజు, శ్రీను, కనకాచారి, డి.వి యాదవ్, కిరణ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్

చిట్యాల: ఏపూరు జెడ్పీహెచ్‌ఎస్‌లో కాస్మిక్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆక్యుపంక్చర్, నాచురోపతి ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు న్యూరోలాజికల్, గ్యాస్ట్రిక్ సమస్యల గుర్తింపు పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో హెచ్‌ఎం కైసర్ సబీహా, గ్రామ పెద్దలు గుమ్మి వెంగళ్‌రెడ్డి, ఆక్యుపంక్చర్ హీలర్స్ సబ్బం నరేందర్, ప్రతిమ, జ్ఞాన ప్రసూన, బింధుమతి, లక్ష్మీ, తరుణి, ఉపాధ్యాయులు బుచ్చిరెడ్డి, గోపాల్‌రెడ్డి, చంద్రారెడ్డి, వాహీద్, నర్సయ్య, లీలావతి, వెంకన్న, చందన పాల్గొన్నారు.

అసంపూర్తిగా సమీకృత మార్కెట్ !

- పనులు ప్రారంభించి దాదాపు నాలుగేళ్లు
- నేటికీ విడుదల కాని నిధులు
- రోడ్లపైనే సాగుతున్న మాంసం, చేపలు, కూరగాయల విక్రయాలు
- ఇబ్బందులు పడుతున్న చిరు వ్యాపారులు, ప్రజలు



నకిరేకల్‌లో అసంపూర్తిగా ఉన్న సమీకృత మార్కెట్



రోడ్డుపైనే జరుగుతున్న చేపల విక్రయాలు

నకిరేకల్ : ప్రజలకు ఒకేచోట మాంసం, చేపలు, కూరగాయలు, ఇతర సరుకులు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా వెజ్ నాన్‌వెజ్ మార్కెట్‌ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. అయితే నకిరేకల్‌లో నిర్మిస్తున్న వెజ్ నాన్‌వెజ్ మార్కెట్ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే చందంగా మారింది. ఈ పనులు పూర్తవుతాయా లేదా అనేది ప్రశ్నార్థకంగా మారింది. నియోజకవర్గ కేంద్రమైన నకిరేకల్ మున్సిపాలిటీలోని మూసీ రోడ్డులో రూ.6.30 కోట్లతో 2021 జూన్ 15వ తేదీన సమీకృత మార్కెట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రెండు సముదాయాలు నిర్మాణం కావాల్సి ఉండగా కేవలం రెండు బ్లాక్‌ల నిర్మాణాలకు మాత్రమే స్లాబ్ వేసి వదిలేశారు. రూ.75 లక్షల వరకు సదరు కాంట్రాక్టర్ పనులు చేశారు. ఆ బిల్లులు కూడా విడుదల కాకపోవడంతో పనులు నిలిపివేశారు. సుమారు 40 వేల పైచిలుకు జనాభా కలిగి ఉన్న నకిరేకల్ పట్టణంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వివిధ అవసరాలకు కోసం ప్రజలు నిత్యం వస్తూనే ఉంటారు. కూరగాయల వ్యాపారాలతోపాటు, మాసం, చేపల విక్రయాలు కూడా రోడ్లపైనే సాగుతుంటాయి. అయితే మున్సిపాలిటీల్లో వెజ్ నాన్ వెజ్ ఒకేచోట లభించాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం సమీకృత మార్కెట్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఈ మార్కెట్‌లో మొత్తం మూడు బ్లాక్‌లు నిర్మించాలి. గత అగ్రిమెంట్ ప్రకారం 48 షాపులు నిర్మించాల్సి ఉండగా తాజాగా మారిన అగ్రిమెంట్ ప్రకారం 68 షాపులకు పెరిగాయి. ఇప్పటివరకు రెండు బ్లాక్‌లు మాత్రమే కేవలం స్లాబ్ లెవల్ వరకు నిర్మించి వదిలేశారు.

నిధులు విడుదల కాకపోవడంతో..

నకిరేకల్ సమీకృత మార్కెట్ నిర్మాణం కోసం తొలి విడతలో స్టేట్ బడ్జెట్ కింద రూ.2 కోట్ల నిధులు మంజూరయ్యాయి. రెండో విడతలో మరో రూ.4.30 కోట్లు మంజూరయ్యాయి. మార్కెట్ నిర్మాణం కోసం 2021 జూన్‌లో ఓ కాంట్రాక్టర్‌కు అగ్రిమెంట్ చేసుకుని పనులు చేపట్టారు. అయితే గత ప్రభుత్వం తొలి విడతలో మంజూరు చేసిన నిధులు విడుదల చేయకపోవడంతో రెండు బ్లాక్ వరకు నిర్మించి వదిలేశారు. పనులు చేసిన సదరు కాంట్రాక్టర్‌కు ఒక్క పైసా కూడా నిధులు రాకపోవడంతో పనులు చేయలేనని చేతులెత్తేశాడు. దీంతో మున్సిపల్ అధికారులు 60/సీ జీఓ ప్రకారం నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో రోడ్డు విస్తరణ సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనులు చేపడుతున్న ఎస్‌కేఆర్ సంస్థకు పనులను అప్పగించారు. కాంట్రాక్ట్ అగ్రిమెంట్ కూడా పూర్తయింది. ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాకపోవడంతో పనులు చేపట్టడం లేదు.

పనులు త్వరగా పూర్తిచేయాలి



నేను 44 ఏళ్లుగా చేపల వ్యాపారం మీదనే ఆధారపడి జీవిస్తున్నా. మూసీ రోడ్డులో ప్రస్తుతం చేపల మార్కెట్ లోనే ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాం. నకిరేకల్‌లో కొత్తగా సమీకృత మార్కెట్ నిర్మిస్తున్నారు. ఈ మార్కెట్ పనులు ప్రారంభించి నాలుగేళ్లు దాటింది. ఇంకా ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నట్లు ఉంది. త్వరితగతిన మార్కెట్ నిర్మాణ పనులు పూర్తి చేసి మా సమస్యలకు పరిష్కారం చూపాలి.

–గోగికారి పూర్ణ, చేపల వ్యాపారి, నకిరేకల్

ప్రభుత్వ ఆదేశాల కోసం చూస్తున్నాం



నకిరేకల్‌లో సమీకృత మార్కెట్ నిర్మాణం కోసం మొదట అగ్రిమెంట్ చేసుకున్న కాంట్రాక్టర్‌కు నిధులు విడుదల కాలేదు. దీంతో పనులను పూర్తి చేయలేనని చేతులెత్తేశాడు. ప్రభుత్వ జీఓ ప్రకారం నకిరేకల్‌లో మున్సిపల్ పనులు చేస్తున్న ఎస్‌కేఆర్ సంస్థకు నిర్మాణ పనులు అప్పగించాం. సైట్‌ను వారికి అప్పగించాం. అగ్రిమెంట్ కూడా ఇటీవలే పూర్తయింది. ప్రభుత్వ ఆదేశాలు, నిధుల మంజూరు, కోసం ఎదురుచూస్తున్నాం.

–గౌతం, నకిరేకల్ మున్సిపల్ ఏఈ

ధర్నాను విజయవంతం చేయాలి



కేతేపల్లి: మాట్లాడుతున్న మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, పక్కన చిరుమర్తి లింగయ్య

కేతేపల్లి : ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్‌లో మంగళవారం బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రైతు మహాధర్నాను విజయవంతం చేయాలని మాజీ ఎంపీ, బీఆర్‌ఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్యయాదవ్ పిలుపునిచ్చారు. నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యతో కలిసి సోమవారం కేతేపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరు గ్యారంటీలు, 420 హామీల పేరుతో అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి వాటిని అమలు చేయకుండా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా 50శాతం మంది రైతులకు కూడా రూ.2లక్షల రుణమాఫీ అమలు కాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా కింద రైతులకు బకాయి పడిన సొమ్ముతో పాటు, ఒక్కో ఎకరాకు రూ.15,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటలకు జరిగే మహాధర్నాలో బీఆర్‌ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి పాల్గొంటారని తెలిపారు. మహా ధర్నాకు ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి రైతులు, పార్టీ శ్రేణులు తరలి రావాలని కోరారు. సమావేశంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మారం వెంకట్‌రెడ్డి, బంటు మహేందర్, టంగుటూరి వెంకన్న, కె.సైదిరెడ్డి, జటంగి సైదులు, ఎం.మహేష్, పోకల సైదులు, జటంగి పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

కట్టంగూర్ : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నలగాటి ప్రసన్నరాజ్ అన్నారు. సోమవారం కట్టంగూర్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మంగళవారం నల్లగొండలో జరిగే రైతు ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఆయన వెంట ఊట్కూరి ఏడుకొండలు, నూక సైదులు, గుండాల మల్లేష్, సైదిరెడ్డి, మేకల రమేష్, చిట్యాల రాజిరెడ్డి, ముప్పిడి యాదయ్య, కొప్పు రాములు, నాగార్జున, నర్సింహ, శివ ఉన్నారు. బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో నల్లగొండలో మంగళవారం జరిగే రైతు ధర్నాను విజయవంతం చేయాలని మాజీ జెడ్పీటీసీ తరాల బలరాములుయాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆయన వెంట పోగుల నర్సింహ, పెద్ది బాలనర్సింహ, నోముల వెంకటేశ్వర్లు, రెడ్డిపల్లి మనోహర్ ఉన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి



మునుగోడు: ఆర్డీఓ శ్రీదేవికి వినతిపత్రం అందజేస్తున్న పీఆర్‌టీయూ నాయకులు



నకిరేకల్ : వినతి పత్రం అందజేస్తున్న పీఆర్‌టీయూ ప్రతినిధులు

నకిరేకల్ : సీపీఎస్ రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ పీఆర్‌టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జమురుద్దీన్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు వంటల ఆనంద్‌బాబు, ప్రధాన కార్యదర్శి చిక్కుల సుధాకర్, ప్రతినిధులు కప్పల యాదయ్య, ఒట్టె సైదులు, పాడిచేటి శంకర్, ముజీబ్ తదితరులు ఉన్నారు.

కట్టంగూర్ : సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ పీఆర్‌టీయూ టీఎస్ ఆధ్వర్యంలో సోమవారం కట్టంగూర్ తహసీల్దార్ కార్యాలయంలో డీటీ సుకన్యకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు, ఎంఈఓ అంబటి అంజయ్య, మండల అధ్యక్ష కార్యదర్శులు నిమ్మనగోటి వెంకటరమణ, సట్టు గోపి, చిన్ని శ్రీనివాస్, రాధాకిషన్, జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, జగదీష్, తేజస్విని ఉన్నారు.

చిట్యాల: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ చిట్యాల మండల పీఆర్‌టీయూ టీఎస్ అధ్యక్షుడు కంచరకుంట్ల సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో నాయబ్ తహసీల్దార్ విజయకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు బచ్చు లుకేందర్ రెడ్డి, అంబటి సత్తయ్య, మండల ప్రధాన కార్యదర్శి నేలపట్ల సైదులు, చిరుమర్తి శంకర్, విజయలక్ష్మి, కైలాసం, వెంకటేశ్వర్లు, శారద, సతీష్‌కుమార్, చైతన్య, మహేశ్వరి పాల్గొన్నారు.

మునుగోడు: సీపీఎస్ రద్దుచేయాలని కోరుతూ పీఆర్‌టీయూ నాయకులు చండూరు ఆర్డీఓకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు యూసుఫ్‌పాష, ప్రధాన కార్యదర్శి అన్నపురెడ్డి, డి.వెంకటేశ్వర్లు, వలిభాష, కె.సత్తిరెడ్డి, నాగేశ్వరరావు, రవీందర్‌రెడ్డి, నర్సింహ, రాజేష్, స్వామి, విద్యాసాగర్, రవీందర్, లక్ష్మీప్రసాద్, ఉపేందర్, నాగరాజు పాల్గొన్నారు.

శాలిగౌరారం: పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో తహసీల్దార్ యాదగిరికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు పున్న శ్రీనివాస్, గుత్త ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తుల వెల్లువ



మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తులు అందజేస్తున్న ప్రజలు

నల్లగొండ టూటౌన్ : నీలగిరి పట్టణంలో నాలుగు రోజులపాటు నిర్వహించిన వార్డు సభల్లో సంక్షేమ పథకాల అర్హుల జాబితాలో పేరులేని వారు పెద్ద సంఖ్యలో దరఖాస్తులు చేసుకున్నారు. గడువు ముగిసిన తరువాత కూడా మున్సిపల్ కార్యాలయంలో అధికారులు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. వివిధ కారణాల వల్ల వార్డు సభలు నిర్వహించిన రోజు అందుబాటులో లేని వారు ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డుల కోసం భారీగా దరఖాస్తులు చేసుకుంటున్నారు. మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటర్‌లో ఇందిరమ్మ ఇళ్ల కోసమే 1200 కుపైగా దరఖాస్తులు రావడం విశేషం. పది సంవత్సరాలుగా పక్కా గృహాలు రేషన్‌కార్డులు మంజూరు చేయకపోవడంతో కొత్తగా పెళ్లైన వారితోపాటు అంతకు ముందు రాని వారు సైతం వేలాది మంది ఉన్నట్లు తెలుస్తోంది.

40 వేల మంది దరఖాస్తు..

ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించిన సమయంలోనే ఇందిరమ్మ ఇళ్ల కోసం భారీగా దరఖాస్తులు చేసుకున్నారు. 40 వేల మంది దరఖాస్తులు చేసుకున్నట్లు గుర్తించారు. అందులో అనర్హులను తొలగించినా 30 వేల మందికి పైగా అర్హులను గుర్తించారు. తాజాగా నిర్వహించిన వార్డు సభల్లో భారీ సంఖ్యలో దరఖాస్తులు వెల్లువెత్తాయి. ప్రతిరోజు వందల మంది వచ్చి ఇందిరమ్మ ఇల్లు, రేషన్‌కార్డు కోసం దరఖాస్తులు చేసుకుంటున్నారు. కాగా ఉపాధి కోసం, పిల్లల చదువులు నిమిత్తం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చి చాలామంది నీలగిరి పట్టణంలో స్థిరపడ్డారు. గతంలో 1.50 లక్షల జనాభా ఉండగా, ఈ పది సంవత్సరాల కాలంలో పట్టణ జనాభా అదనంగా మరో లక్ష వరకు పెరిగినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

ఎమ్మార్పీఎస్ కన్వీనర్‌గా తలారి సాయిలు

చండూరు (గట్టుప్పల్) : గట్టుప్పల్ మండల ఎమ్మార్పీఎస్ కన్వీనర్‌గా తేరట్‌పల్లి గ్రామానికి చెందిన తలారి సాయిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం గట్టుప్పల్ మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయనను ఎన్నుకున్నారు.

'నిబంధనల ప్రకారమే పైప్‌లైన్ వేస్తున్నాం'

మునుగోడు: మండలంలోని వివిధ గ్రామాల్లోని రైతుల భూముల్లో వేస్తున్న భారత్ పెట్రోలియం పైప్‌లైన్ ప్రభుత్వ నిబంధనల ప్రకారమే వేస్తున్నామని భారత్ పెట్రోలియం పైప్‌లైన్ అధీకృత అధికారి నారాయణరావు తెలిపారు. సోమవారం ఆయన మునుగోడులో విలేకర్లతో మాట్లాడారు. కిష్టాపురం గ్రామంలోని ఓ రైతు తన భూములో నుంచి నిబంధనలకు విరుద్ధంగా పైప్‌లైన్ వేశారని అసత్యపు ప్రచారం చేయడంలో నిజం లేదన్నారు. ఆయన వెంట తహసీల్దార్ ఆంజనేయులు, కంపెనీ మేనేజర్ అజయ్, సిబ్బంది ఉన్నారు.

ఉపాధి కూలీలకు పనులు కల్పించండి



ఓపెన్ ఫోరంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది

చండూరు : కూలీలకు సమయానికి ఉపాధిహామీ పనులు కల్పించే బాధ్యత ఈజీఎస్ సిబ్బందిపై ఉందని ప్రిసైడింగ్ అధికారి నవీన్ కుమార్ అన్నారు. ఉపాధిహామీ పనులపై సోమవారం చండూరు మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సామాజిక తనిఖీ ఓపెన్ ఫోరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండల వ్యాప్తంగా సుమారు రూ.7 కోట్ల పైచిలుకు విలువ గల ఉపాధి హామీ పనులను వారం రోజులుగా సామాజిక తనిఖీ బృందాల సభ్యులు తనిఖీ చేశారని తెలిపారు. ఇందులో చిన్న చిన్న తప్పులకు రూ.17,857 టీఏ, ఎఫ్ఏ, కార్యదర్శులు, ఈసీల నుంచి రికవరీకి ఆదేశాలిచ్చినట్లు పేర్కొన్నారు. మరో రూ.6 వేలు ఇతర పనులపై జరిమానా వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీపీఓ వేణుగోపాల్‌రావు, ఎంపీడీఓ రాంరెడ్డి, ఏపీఓ శ్రీనివాస్, ఎస్‌ఆర్‌పీ వెంకన్న ఉన్నారు.

డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

నల్లగొండ : ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నల్లగొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్లను సోమవారం డీఈఓ బొల్లారం భిక్షపతి కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కొంపెల్లి భిక్షపతి, జిల్లా అధ్యక్షుడు మేడె రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదావత్ లచ్చిరాం, జిల్లా కోశాధికారి ఈసం రాంబాబు, ఎడ్ల భిక్షం, సంకు లింగయ్య, యాదగిరి, సైదులు, యాదయ్య పాల్గొన్నారు.

లచ్చిరాంను అభినందించిన డీఈఓ

మర్రిగూడ మండలం దామెర భీమనపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉదావత్ లచ్చిరాం ఇటీవల నేషనల్ జ్యూరీకి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా లచ్చిరాంను డీఈఓ అభినందించారు. నేషనల్ బుక్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా తనకు బహూకరించిన పుస్తకాల్లో ఒకటి డీఈఓకు లచ్చిరాం అందజేశారు.

కట్టంగూర్ : తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(టీపీయూఎస్) 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ అంబటి అంజయ్య ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఈదులూరు, కురుమర్తి హైస్కూల్ హెచ్‌ఎంలు నర్సిరెడ్డి, కవిత, సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు అలుగుబెల్లి పాపిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని భాస్కర్, మండల అధ్యక్షుడు పాండరి, ప్రధాన కార్యదర్శి యాదగిరి ఉన్నారు.

మర్రిగూడ : ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యుడు పానుగోటి అంజన్‌రావు, ఎంఈఓ బిట్టు శ్రీనివాస్ సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కళా శ్రీనివాస్, సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదావత్ లచ్చిరాం, మండల అధ్యక్షుడు గ్యార వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ధనావత్ బాలాజీ, ఉపాధ్యక్షుడు వీహెచ్.రాజు, కోశాధికారి పెరుమాళ్ల ఉపేందర్, బాలరాజు, వెంకట్‌కుమార్, యాదయ్య, అశోక్, కృష్ణ పాల్గొన్నారు.

బహుమతులు అందజేత



నార్కట్‌పల్లి : విజేతలతో ఎస్‌ఐ క్రాంతికుమార్

నార్కట్‌పల్లి : గ్రామీణ ప్రాంత యువత క్రీడలపై మక్కువ పెంచుకోవాలని ఎస్‌ఐ క్రాంతికుమార్ అన్నారు. మండలంలోని చౌడంపల్లి గ్రామంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి క్రికెట్ లీగ్ టోర్నమెంటు సోమవారం ముగిసింది. గెలుపొందిన క్రీడాకారులకు ఎస్‌ఐ బహుమతులు అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్గనైజర్ ఉదయ్‌కుమార్, దూదిమెట్ల సత్తయ్య, తిరుగుడు రవి, జాల సైదులు, శంకర్ తదితరులు ఉన్నారు.

కేతేపల్లి మండల కేంద్రంలో..

కేతేపల్లి: మండల కేంద్రంలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు సోమవారం ముగిశాయి. విజేతలకు నకిరేకల్ ఏఎంసీ మాజీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఎర్రబోయిన వెంకన్న, టంగుటూరి సాంబయ్య, ఎం.విజయరాణి, టి.వెంకన్న, ఎం.మహేష్, టి.సైదులు, జటంగి పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల పరిశీలన

మునుగోడు: మండల కేంద్రంలోని ప్రభుత్వ భూములను ఆర్డీఓ శ్రీదేవి సోమవారం పరిశీలించారు. ఇటీవల ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు. ఆర్డీఓ సర్వే నంబర్ 78 లోని 150 ఎకరాల ప్రభుత్వ భూమిని పరిశీలించారు. ఆర్డీఓ వెంట తహసీల్దార్ ఎం.నరేందర్, డీటీ ఎన్.నరేష్, సర్వేయర్ నాగరాజు ఉన్నారు.

సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యమైంది



మున్సిపల్ ఉద్యోగిని సన్మానిస్తున్న మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, కమిషనర్



మాజీ కౌన్సిలర్ వేణుగోపాల్‌రెడ్డి దంపతులను సన్మానిస్తున్న కాలనీవాసులు

నల్లగొండ టూటౌన్ : మున్సిపల్ పాలకవర్గం, ఉద్యోగులు, సిబ్బంది సమన్వయంతో పని చేయడం ద్వారానే పట్టణం అభివృద్ధి చెందిందని నీలగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నీలగిరి పట్టణ సమగ్రాభివృద్ధికి తనకు సంపూర్ణ సహకారం అందించిన మున్సిపల్ ఉద్యోగులను బుర్రి శ్రీనివాస్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. ఒక్కో ఉద్యోగిని ప్రత్యేకంగా పిలిచి శాలువా, మెమొంటోతో సత్కరించారు. మున్సిపల్ కమిషనర్‌తోపాటు మేనేజర్, ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఏఈలు, డీఈలు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, రెవెన్యూ ఉద్యోగులను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకవర్గం లేకున్నా అధికారులు బాధ్యతతో పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, మేనేజర్ శైలజ, డీఈ అశోక్, ఏఈలు దిలీప్, ఝాన్సీ, రెవెన్యూ ఆఫీసర్ శివరాంరెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు గడ్డం శ్రీనివాస్, నాగరాజు పాల్గొన్నారు.

మాజీ కౌన్సిలర్‌కు సన్మానం

రామగిరి (నల్లగొండ) : పదవీ కాలం పూర్తికావడంతో నల్లగొండ పట్టణంలోని 41వ వార్డు మాజీ కౌన్సిలర్ కేసాని వేణుగోపాల్‌రెడ్డిని శ్రీనివాస్‌నగర్ కాలనీలో సోమవారం కాలనీవాసులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కేసాని కవిత, మామిడాల రమేష్, వాసుదేవుల వెంకటనరసయ్య, రామ్ చంద్రయ్య, కన్నారావు, రమేష్, వెంకటేష్, నాగరాజు, సందీప్, మాణిక్, కోటి, హరి, చిన్న, యశ్వంత్, సతీష్, గురువేందర్, మణి, జానకమ్మ, పద్మ, శోభ, గాయత్రి, పవిత్ర, కల్పన తదితరులు పాల్గొన్నారు.

మహా ప్రదర్శనను జయప్రదం చేయాలి



సమావేశంలో పాల్గొన్న నాయకులు

నల్లగొండ టౌన్: హైదరాబాద్‌లో ఫిబ్రవరి 7న నిర్వహించనున్న వేల గొంతుకలు– లక్ష డప్పుల మాదిగల మండే గుండె చప్పుడు దండోరా సాంస్కృతిక మహా కళా ప్రదర్శనను జయప్రదం చేయాలని ఎంఎస్‌పీ ఉమ్మడి నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ కందుకూరి సోమయ్య, ఎమ్మార్పీఎస్ కోఆర్డినేటర్ బోడ సునిల్ పిలుపునిచ్చారు. సోమవారం నల్లగొండలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ నెల 31న సూర్యాపేటలో జరిగే సన్నాహక సమావేశానికి మంద కృష్ణమాదిగ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని తెలిపారు. బకరం శ్రీనివాస్‌మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఇరిగి శ్రీశైలం, యాతాకుల రాజన్న, చింత వినయ్‌బాబు ఆడెపు నాగార్జున ఎర్ర వీరస్వామి, మచ్చ ఎడుకొండల్, కొమిరె స్వామి, పాల్వాయి బాలయ్య, కందుకూరు శ్రీను, కురపాటి కమలమ్మ, తరి ఏడుకొండల్, మాసారా వెంకన్న, చంద్రనాగరాజు, రమేష్, ఏసు, తిరిగి చరణ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ కుటుంబానికి ఎమ్మెల్యే సామేల్ పరామర్శ

శాలిగౌరారం: మండలంలోని ఉప్పలంచ గ్రామంలో ఇటీవల హత్యకు గురైన మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బండారు మల్లయ్య కుటుంబాన్ని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మల్లయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ.50 వేల నగదు అందజేశారు. ఆయన వెంట శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్‌రెడ్డి, డీసీసీ కార్యదర్శి గూని వెంకటయ్య, ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరం రెడ్డి, తదితరులు ఉన్నారు.

నర్సింహకు నివాళి

మునుగోడు: మండలంలోని కోతులారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వీరమళ్ల నర్సింహ అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం ఆ గ్రామంలో జరిగిన అంత్యక్రియలకు పలువురు నేతలు హాజరై నర్సింహ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ జాజుల అంజయ్యగౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, మాజీ సర్పంచ్‌లు జాజుల పారిజాతసత్యనారాయణ, వెంకటేష్‌గౌడ్, యాదయ్య, శేఖర్, గుర్జ నర్సింహ, జాల వెంకన్న నివాళులర్పించారు.

బోరు ఏర్పాటు

చిట్యాల: పట్టణంలోని పదో వార్డు పరిధి శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయం పునఃనిర్మాణ కార్యక్రమంలో భాగంగా ఆలయ ఆవరణలో సోమవారం పట్టణానికి చెందిన ఇమ్మడి వెంకన్న–కళమ్మ దంపతులు బోరు వేయించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సిలివేరు మౌనికశేఖర్, పాల్గొన్నారు.

మర్రిగూడ : మండలంలోని యరగండ్లపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకుడు పులిమామిడి నర్సిరెడ్డి సోమవారం తన సొంత ఖర్చులతో గ్రామంలో నాలుగు బోర్లు, రెండు బోరు మోటార్లు వేయించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాందాసు శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

స్కూల్ బ్యాగుల పంపిణీ



నార్కట్‌పల్లి : బ్యాగులతో విద్యార్థులు

నార్కట్‌పల్లి : అమ్మనబోలు హైస్కూల్‌లో విద్యార్థులకు సోమవారం రామాంజపురం గ్రామానికి చెందిన ప్రణీత్ గ్రూప్ డైరెక్టర్ సప్పిడి నర్సిరెడ్డి స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శేఖర్‌రెడ్డి, ఏపీపీ చైర్మన్ ఉప్పమ్మ, ఎర్ర మల్లారెడ్డి, సామ చంద్రారెడ్డి, కొత్త వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, కావేరి, శ్రీదేవి, రాములమ్మ, లక్ష్మారెడ్డి, శారద, లక్ష్మమ్మ, పారిజాత, లింగయ్య, విజయకుమారి, నుస్రత్‌సుల్తానా, బాలభాస్కర్, రేణుక తదితరులు ఉన్నారు.

నాంపల్లి : చిట్టంపహాడ్, దామెర, ఎస్ లింగోటం, వడ్డెపల్లి గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సోమవారం కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు, జాతీయ నాయకుల చిత్రపటాలను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈశ్వరయ్య, మహేష్, ఫౌండేషన్ సభ్యులు శ్రీకాంత్, నాగరాజు, వెంకటయ్య, సాయి, నరేష్, ప్రవీణ్, సతీష్ తదితరులు ఉన్నారు.